# మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అడ్మిషన్ క్యాంపెయిన్




మధిర రూరల్ జనవరి 27 ప్రజా పలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర అడ్మిషన్ క్యాంపెయిన్ లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల, బనిగండ్లపాడును సందర్శించి . ఈ కార్యక్రమానికి బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రమణారెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏఎల్ఎన్ శాస్త్రి, సిబ్బంది కే. రవికుమార్ జి.అరుణ, శీలం ఇందిర, పి.సుజాత, కె వీరన్న, యస్కే.ఆఫ్రోజ్, ఎం శ్రీనివాసరావు, ఎన్ హరినాథ్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది దోస్త్ అడ్మిషన్ ప్రక్రియ గురించి, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ల గురించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం వల్ల విద్యార్థులకు ఒనగూరే ప్రయోజనాలను గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర తరపున ఎగ్జామ్ ప్యాడ్స్ ను విద్యార్థులకు బహూకరించడం జరిగింది.

ఆంధ్రప్రభ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెరుగైన విద్య




విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న దృశ్యం

**మధిర టౌన్ ,జనవరి 27 (ప్రభ న్యూస్):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శా కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర అడ్మిషన్ క్యాంపెయిన్ లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ శనివారం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. అనంతరం మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సులు గురించి కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులకు వివరించారు. అనంతరంబనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధ్యక్షతజరిగిన కార్యక్రమంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి , అధ్యాపకలు కే. రవికుమార్ జి.అరుణ, శీలం ఇందిర, పి.సుజాత, కె వీరన్న, యస్కే.ఆఫ్రోజ్, ఎం శ్రీనివాసరావు, ఎన్ హరినాథ్ బాబు పాల్గొని దోస్త్ అడ్మిషన్ ప్రక్రియ గురించి, విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ల గురించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను గూర్చి వివరించారు. మధిరలో ప్రశాంతమైన వాతావరణంలో విశాలమైన మైదానంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నదన్నారు. అదేవిధంగా మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున విద్యార్థులకు పరీక్ష ప్యాడులను అందజేశారు.